'స్వర్ణాంధ్రప్రభ'

# మృదుల

— కొసుఖేల నరసింహారావు



మృదుల పేరులో, తీరులో, మాటలో, చేతలో అన్నిట్లో మృదులే. చదువుల సరస్వతి. అందచందాలలో రతీదేవి. డబ్బుకు కొదవలేదు. తమ ప్రయత్నలోపం లేకుండా తగిన వరుడి కోసం దేశం నలుమూలలూ గాలించేరు. మృదుల తల్లిదండ్రులు. అవని విషయాల్లో ఎలాంటి అభ్యంతరమూ లేకపోయినా ఒకే ఒక్క విషయం మీద కుదిరినట్లే కుదిరిన సంబంధాలు వీగిపోయేవి. అదేమిటి అంటే మృదుల తనకు ఏ మగవాడూ సహించలేనంతస్త్రీ స్వాతంత్ర్యం కావాలనేది. ఆ స్వాతంత్ర్యమైనా ఎలాగుండాలంటే ఇంచుమించు ఒక విధమైన విశృంఖలంగా కావాలనేది. ఆ ఒక్కషరతు మీద కుదిరేయి అనుకున్న సంబంధాలన్నీ వీగిపోయేవి.

ఎవరైనా షరతును గూర్చి విమర్శమాత్రంగానైనా సరే మాట్లాడితే, మరెన్ని విధాల అనుకూలంగా ఉన్న సంబంధాలను కూడా తానుగా తిరస్కరించేది. తల్లిదండ్రుల బాధ తన జీవితయాత్రలో ఎటువంటి ప్రభావమూ కాకూడదని నిశ్చయంగా, నిర్భయంగా నిస్సంశయంగా నొక్కి మరీమరీ వక్కాణించేది. పుట్టింట్లో తను కోరుకునే ఈ విశృంఖలతను ప్రదర్శించడానికి వెనుకాడేది. అదేమంటే తల్లిదండ్రులు తన నడవడి కారణంగా ఏ విధమైన మూల్యమూ చెల్లించడం తనకు ఇష్టం లేదనేది. కానీ పెండ్లి అయ్యాక విశృంఖలంగా తిరిగినా, తాను తనను చేసుకున్న మరీ తన తన షరతును అంగీకరించి చేసుకున్న భర్త ఆ ఫలితాన్ని, దుష్ఫలితమే అయినా కూడా అనుభవించాల్సిందేనని అనేది. పెండ్లి అయ్యాక తాను ఒక కుటుంబిని అయింది కనుక ఆ కుటుంబగౌరవం, ప్రతిష్ఠా తన జవాబుదారీ కనుక, అప్రతిష్ఠ పాలయితే ఆ అప్రతిష్ఠ తనకూ, తన భర్తకూ చెందుతుంది కానీ అది తనను ఈ లోకంలో పడేసిన తల్లిదండ్రులకు చెందదనేది. ఆ వాదానికి బలం చేకూరాలనే ఉద్దేశంతోటే తనను చేసుకుని వేడు తన ఊరికి బహుదూరంగా ఉండేవాడుగా ఉండాలనుకునేది. ఈ ఆలోచన కూడా తన అంచనాలలో ఒక భాగంగా ఎంచుకునేది. ఆ మాటపైకి మాత్రం అనేదికాదు.

తన ఈ ఆలోచనకు నియమానికి ఏ మాత్రం వ్యతిరేకత చూపెట్టే వరుణ్ని తిరక్కొట్టేసేది. ఈ విధంగా ఎన్నెన్నో గొప్ప సంబంధాలన్నీ వీగిపోయాయి.

ఎట్టకేలకు ఎన్టీఆర్ దర్పం, ఏఎన్ఆర్ సౌమ్యత, హృతిక్‌రోషన్ మగసిరి, అమితాభ్ బచన్ ఆకర్షణ, ఇంకా ఎన్నో లక్షణాలు మిళితమై ఉన్న ఒకానొక సూర్యభగవాన్లు మృదుల నియమించిన షరతులకు లోబడి ఆమెను పెండ్లాడేడు.

భగవాన్లు అనేకరకాల వ్యాపారాలు చేస్తుంటాడు. రెండు చేతులా ఆర్జిస్తాడు. నాలుగు చేతుల్తోటి వెదజల్లుతాడు డబ్బును. అతని దృష్టిలో డబ్బు అనేది ఒక సాధనం మాత్రమే. డబ్బు మాత్రం అతని అంతిమలక్ష్యంకాదు.

ఇటువంటి మనస్తత్వం కలిగిన భగవాన్లు మృదుల విధించిన షరతు రూపరేఖలు ఎటువంటివో, ఆ షరతుకు లొంగినట్లే ఉండిదాని అంతుతేల్చుకోవాలని నిశ్చయించుకున్నాడు. మృదులను చూచాక,ఆ ధ్యేయానికి ఒక పథకం కూడా కుదుర్చుకున్నాడు. మృదుల పూర్తిగా తనకుతానై తన మనిషి కావాలనుకున్నది ధ్యేయమైతే తన విధానంలో భాగంగా తాను కూడా మృదులకు పూర్తిగా నిర్ద్వంద్వంగా బేషరతుగా లొంగిపోవాలి. ఈ ఆత్మాహుతే మృదులను లొంగదీస్తుంది. ఆమె కోరుకున్న విశృంఖలతకు తానే శృంఖలాలు తగిలించుకుంటుంది. ఆమె కోరుకున్న విశృంఖలత వికృతరూపాన్ని ఆమెగా గుర్తించేటట్లు చేసి విశృంఖలతంటే ఏవగింపు కలగచేసి మృదుల మృదుత్వాన్ని మరింతగా ఇనుమడింప చేసి, తనలోని కాఠిన్యాన్ని తనకు తానై తుడిపేసుకొని ఆమె తనకు ఎంత ఆరాధ్యదేవతో, తాను కూడామెకు అంతే ఆరాధనీయుడవ్వాలన్నదే అతని పథకమూ, అతని ధ్యేయమూ. ఈ పథకంలో ఎలాంటి పైశాచికత్వం ఉండకూడదు. అందులో మృదుల పట్ల నిజాయితీ తో నిండిన ప్రేమ, అనురాగం, స్నేహం అన్నీ ఉండాలి. భగవాన్లు కుటుంబం మృదులను తమ బంధువర్గంలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. అందానికి అందం, దానికి తోడు ఆమె ప్రవర్తనా వాళ్లనందరినీ చాలా ఆకర్షించాయి. కొద్దిరోజుల్లో ఏదో అపోహ కొద్దీమృదుల తనకు విశృంఖలత్వం కావాలని కోరుకుందనీ, మగవాడి ధాష్టీకానని కొంతమేరకయినా అదుపులో ఉంచాలనీ అనుకొని అలాంటి నిబంధనను ప్రతిపాదించిందనీ అనుకున్నాడు భగవాన్లు. ఇక ఆ విషయాన్ని మరచి పోవచ్చుననుకునే తరుణంలో మృదుల భర్త సంపాదనను గూర్చి ఆరాలు తీయడం ప్రారంభించింది.

ఆ ప్రస్తావనకు నాందిగా ఉండతగిన సంఘటనా జరగలేదు. కాకపోతే, తనకు ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవడం చాలా విసుగ్గా ఉందని మాటవరసగా నాలుగైదు సార్లు అంది. ఆ మాటను అంతగా పట్టించుకోలేదు. భగవాన్లు. అదే తప్పై పోయిందేమో?

భగవాన్ల వ్యాపారాలకు పర్యవేక్షకులు ఎవ్వరూ అక్కర్లేదు. ఒక్క లాప్‌టాప్ కంప్యూటర్. ఇంటర్‌నెట్ కనెక్షనూ, ఒక వెబ్‌సైట్ చాలు. అందువల్ల మృదులకు కూడా అప్పజెప్పాల్సిన బాధ్యతఏదీ కనిపించలేదతనికి.

ఇంతలోనే తనకు విభ్రాంతిని కలిగించే ప్రతిపాదన నొకదానిని మృదులే కదిలించింది. తానొక అడ్వర్టైజ్‌మెంట్ సంస్థను స్థాపించాలనుకుంటున్నాననీ, అందులో ప్రముఖమైన మోడల్‌గా తానే ఉండదలచాననీ ఇదీ ఆ ప్రతిపాదన. ఎంత విభ్రాంతి చెందినా పెండ్లికి ముందర జరిగిన ఒప్పందం ప్రకారము ఆ ప్రతిపాదనకు తనఅంగీకారం తెలపడం తప్ప మరో మార్గం కనిపించలేదతనికి. మనస్సంతా గజిబిజిగా అయిపోయింది. కింకర్తవ్యతా విమూఢుడై పోయాడు, భగవాన్లు. మృదుల పట్టుదల, తెలియనిది కాదు అతనికి. పెండ్లైన తర్వాత ఒక నిర్ణీత ప్రోగ్రామ్ అంటూ లేకుండా దేశంలోని వివిధప్రాంతాలకు వెళ్లారు. అక్కడక్కడ మృదుల ప్రదర్శించిన సాహసము, పట్టుదల మృదుల తను చేయదలచుకున్నది చేసి తీరుతుందని తెలుసుకున్నాడు. అందుకని, అతను ఎలాంటి అభ్యంతరమూ చెప్పదలచుకోలేదు. కొడైకెనాల్‌లో పాంబర్ షోలో కెళ్లాలని పట్టుబట్టింది. అక్కడి గైడు ఎంతగానో చెప్పిచూశాడు. పాంబర్‌షోలో జలగలు చాలా ఎక్కువగా ఉంటాయనీ, ఆ షోలో వృక్షసాంద్రత పాతపుస్తకాల్లో వర్ణించిన విధంగా చీమలు కూడా దూరలేని విధంగా ఉంటాయనీ, అక్కడ అలుముకొని ఉండే చీకట్లు భయానకంగా ఉంటుందనీ కొంతక్రూరమృగాల బెడద కూడా

## బెర్నార్డ్‌షా గడసరితనం

పొట్ట చేతబుచ్చుకుని డబ్లిన్ నుంచి జార్జి బెర్నార్డ్‌షా లండన్ చేరిన కొత్తరోజులవి. పెద్ద ప్రయత్నం మీద 'స్టార్' వారపత్రికకు సంగీత విమర్శకుడుగా ఆయన కుదురుకున్నాడు. అప్పటికి ఊరూ పేరూ లేనివాడైనా, నదురు బెదురులు లేకుండా గడసరి జవాబులు చెప్పడంలో ఆ నాటికే షా అందెవేసిన చెయ్యి.

'స్టార్'లో షాచేరిన కొత్తలోనే "ఫిడేలు వాయించడంలో ఘనుడైన ఒక కొత్త సంగీతవిద్వాంసుని కచ్చేరీ మా ఇంటిలో ఏర్పాటు చేస్తున్నాము. దానికి మీ ప్రతినిధిని పంపించండి" అని ఒక సంపన్నగృహస్థురాలు పంపిన ఆహ్వానం వచ్చింది. సహజంగా 'స్టార్' పక్షాన పాటకచేరీకి షా వెళ్లాడు.

కచ్చేరీ తర్వాత దాన్ని ఏర్పాటు చేసిన శ్రీమంతురాలు షా వద్దకు వచ్చి ఆయన అభిప్రాయాన్ని కోరగా, ప్రసిద్ధి కెక్కిన ఒక పియానో వాద్యగాని పేరు చెప్పి, ఆయన తనకు జ్ఞాపకం వచ్చాడని అన్నాడు.

"ఆయన జ్ఞాపకం రావడమేమిటి? ఆయన ఫిడేలుపై కమానైనా పెట్టలేడు గదా!" అని ఆమె షా అభిప్రాయంపై ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

ఇందుకు షా జవాబు: "మీ కొత్త విద్వాంసుని గురించి కూడా సరిగా అదే నా అభిప్రాయం!" అని.

ఉందని చెప్పినా మృదుల అక్కడకు వెళ్లాల్సిందనే పట్టుబట్టింది.

నేల చిత్తడిగా ఉంది. దాంతో వాళ్లంతా ఎన్నోసార్లు జారి పడ్డారు. ఒక్కోసారైతే 20, 30 అడుగుల క్రింద వరకు జారిపోయారు. మృదుల దృష్టి మాత్రం చెట్ల చిటారుకొమ్మల మీదే ఉంది. ఎందుకో భగవాన్లు కర్థం కావడం లేదు. ఉన్నట్లుండి ఒక చెట్టును చూపించి గైడును ఆ చివరి కొమ్మల మీద పెరుగుతున్న ఒక మొక్కను తెచ్చివ్వమని కోరింది. అది ఎంత క్లిష్టమైన పనో చెప్పినా మృదుల నీకు కష్టమేమోకానీ నాకు కాదు అని గైడు, భగవాన్లూ చెప్తున్నా కూడా వినకుండా రకరకాల మాస్‌లు ఆర్కిడ్లు, ఫర్న్లు మొదలైన వాటితో కప్పి ఉన్న ఆ మానును అవలీలగా ఎక్కేసింది. చూస్తుండగానే ఆ చెట్టుచివరి కొమ్మలంచులను చేరుకుంది. ఆ కొమ్మల మీదపెరిగే మొక్కను ఒక దానిని తీసుకొని జేబులో వేసుకొని జార్తూ నేల మీద దబ్బున పడిపోయింది. ఏమైందో ఏమో అని భగవాన్లు గైడూ ఆత్రుత చెందారు కానీ, తాను మాత్రం ధూళిని దులిపేసుకుంటూ లేచింది. లేచీ లేవడంతోనే జేబులోంచి ఒకచిన్న మొక్కను వెలుపలకు తీసి 'ఇది, టీనియోఫిల్లమ్ అని ఒక ఆర్కిడ్. దీని ప్రత్యేకత ఏమిటంటే అన్ని వృక్షజాతులూ తమ ఆకుల సాయంతో కిరణజన్యసంయోగక్రియ చేస్తే ఈ మొక్కమాత్రం తన వేళ్లతోటి ఆక్రియను చేస్తుంది. ఇదిగో, ఈ ఆకుపచ్చనివన్నీ వేళ్లే. మరి, దానికి సూర్యరశ్మి కావాలి కదా? అందుకే అంతరిక్షాన్నంటి ఉండే కొమ్మలమీదనే పెరుగుతుంటుంది. ఈ మొక్కను సేకరించిన వాళ్లలో నేను సఫలీకృతురాలైనానంటే నా కెంతో గర్వంగానూ ఆనందంగానూ ఉంది. మరి మీకో?' అంటూ భగవాన్లు కేసి చూచింది. ఆమె పొందిన ఆనందంలో పాల్గొనే అవకాశం కలిగినందువలన భగవాన్లు కూడా తృప్తిచెందాడు.

మరోసారి వెల్లింగ్‌టన్‌లో ఇలాంటి సంఘటనే మరొకటి జరిగింది. వెల్లింగ్‌టన్‌లో చిన్ననాటి స్నేహితుడొకడు ఆఫీసరుగా ఉండడమే అక్కడకు వెళ్లడానికి కారణమైంది. ఆ శిక్షణకేంద్రంలో ఎటువంటి శిక్షణనిస్తారో తెలుసుకోవాలన్న కుతూహలం, మృదులను ప్రోత్సంచింది. ఎలాగైతేనేమి సైనికులూ చేస్తున్న కసరత్తులన్నింటినీ చూడడం తటస్థించింది. ఒక సుబేదార్ మేజర్ వీళ్లకు గైడుగా వ్యవహరించేడు. అంతా చూశాక మృదుల ఆ సుబేదార్ మేజర్‌తోటి 'ఈ కసరత్తులు చేయడానికి ఇంత కష్టపడాలా? నన్ను చెయ్యమంటే వీటిలో దేన్నైనా సరే ఎటువంటి అభ్యాసం లేకుండానే నేను చెయ్యగలను. నాకో ఛాన్సు ఇస్తారా? సుబేదార్ గారూ' అంది.

అతను నవ్వి మాటమార్చడానికి ప్రయత్నం చేశాడు.

పట్టుదలగా 'మీరు నాకు ఒక ఛాన్సు ఇవ్వాలి' అని మరీమరీ అడిగింది. అంతటితో ఆగక భగవాన్లును చెప్పమని అర్థించింది.

భగవాన్లు కూడా ఇదీ మంచికే ఈ విధంగానైనా మృదులకు తన శక్తిసామర్థ్యాల మీద ఉన్న నమ్మకం వమ్ముకాగలదు. తాను కోరుకునే విశృంఖలత అంతమంచిది కాదన్న విషయం తెలిసొస్తుంది అని ఆలోచించి సుబేదార్ మేజర్‌కు మృదుల కోరికను మన్నించవలసిందిగా చెప్పాడు.

'అయ్యా, ఏ కాలో చెయ్యో విరిగితే నన్ను నిలదీయమని హామీ ఇచ్చే పక్షంలో సరే' అన్నాడు.

ఆ మాటకు లోబడి మృదుల తాడుతో పేనిన నిచ్చెనలను అవలీలగా ఎక్కింది. నిటారుగా ఉన్న గోడలను శిక్షణ పొందుతున్న సైనికుల లాగే చాలా లాఘవంగా లంఘించింది. పెద్ద వల కింద పాకి బయటపడింది. 'చాలా, ఇంకా ఏమైనా చేసి చూపెట్టాలా?' అని సుబేదార్ మేజరును అడిగింది.

అతను ఆమెను హృదయపూర్వకంగా అభినందించి భగవాన్లు వైపు తిరిగి 'అయ్యా, మన ఆడవాళ్లకు అవకాశం ఇవ్వాల్సిందేకాని వాళ్లు చెయ్యలేని పని అంటూ ఉంటుందా? ఇటువంటి భార్యను పొందినందుకు మీకు నా జోహార్లు' అంటూ ఒక సైనికవందనం పెట్టాడు.

మృదుల ముఖంలో గర్వరేఖలు తొణికిసలాడుతూండగా, భగవాన్లు మేజర్ దగ్గర సెలవు తీసుకుని మృదులతోపాటు స్నేహితుడింటికి వెళ్లి ఏమీ జరగనట్లుగా హాయిగా కబుర్లు చెప్పుకుండూ విందారగించి మెట్టుపాలెం వరకు నడిచి, అక్కడనుంచి కారులో తిరిగి తమ ఊరికి చేరారు.

ఇంటికి వచ్చేక, మృదుల భగవాన్లను నిలదీసింది. 'భగవాన్లు వెల్లింగ్‌టన్‌లో నేను ప్రదర్శించిన సైనికకవాతులను గురించి నీవు మీ మిత్రుడితో ఒక్క మాటైన అనలేదేం? నీకు సిగ్గు వేసిందా? లేక అసూయ కలిగిందా? మీ మగాళ్లకు ఆడది తమతోదీటుగా ఉంటే సహించే గుణం లేదు.అందుకే నాకు మగాళ్లంటే అసహ్యం' అని వెక్కివెక్కి ఏడ్వసాగింది.

'అదికాదు మృదూ, నీవు చాలా అసాధారణస్త్రీ అని నాకు తెలిసిపోయింది. అందువల్ల నా భార్య ఇంత గొప్పది, అంత గొప్పది చెప్పుకోవడం నాకు ఇష్టం లేకపోయింది. ఎలాగూ ఆ సుబేదార్ మేజర్ సమాచారం చేరవేసేవుంటాడు. మనం నా స్నేహితుడు ఇంటికి చేరగానే అతను సూచనామాత్రంగా ఒకమాట అన్నాడు. నీవు ప్రత్యేకంగా గమనించినట్లు లేదు. 'చాలా అలసిపోయుంటారు. స్నానాలు చేస్తే భోజనాలకు ఉపక్రమిస్తాం' అని. అతనికి సమాచారం అందిందిలే, దాన్ని గురించి అతనుగా ప్రస్తావిస్తే తప్ప నేనుగా ఆ విషయాన్ని గురించి మాట్లాడకూడదని అనుకున్నాను. అంతేగాని నా మటుకు నాకు నీలాంటి భార్య దొరికినందుకు ఎంతో గర్వంగానూ, ఆనందంగానూ ఉంది. నిన్ను కానీ నీ స్త్రీత్వాన్ని కాని, నీలో నిగూఢమైఉన్న ప్రజ్ఞను కాని నేను అర్థం చేసుకున్నంతగా, మరెవ్వరూ అర్థం చేసుకోలేరు. అందువల్లే నీవు ఎంతటి అసాధారణమైన పనిచేసి చూపెట్టినా మృదుల కాక మరెవ్వరూ ఇలాంటి ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శింపలేరు' అని అనుకుంటూ నాలో నేను గర్వపడిపోతుంటాను. అంతేకాని లోకానికి నా భార్య ప్రతిభను చాటి చెప్పుకునేటువంటి మూర్ఖుడిని కాదు. మరోసారి అవకాశం వస్తే నీ తరఫున ప్రపంచానికి సవాలు విసరడానికి నేను తయారే. నిన్ను ఒక సర్కస్ జంతువులాగ జనానికి చూపెట్టమంటే అది నాచేతకాని పని. కానీ, నీవంటే ప్రేమానురాగాలే కాదు, గౌరవసంభ్రమాలు కూడా నాలో చోటుచేసుకుని ఉన్నాయి. నన్ను నమ్ము మృదూ" అంటూ ఎంతగానో ప్రాథేయపడ్డాక కాని మృదుల మళ్లీ మృదుల కాలేదు.

## కొరకరాని కొయ్య-చర్చిల్

ఈ క్రింది సంఘటన కామన్సుసభలో జరిగిందని అప్పట్లో వెస్ట్ మినిస్టర్‌లో చెప్పుకున్నారు.

కామన్సుసభలో వెనుక వరుసలో కూర్చున్న కన్సర్వేటివ్ పార్టీసభ్యులిద్దరు తమలో తాము కింది విధంగా మాట్లాడుకుంటున్నారు:


"చర్చిల్ మరీ ముసలివాడైపోయాడు. కంటిచూపు బొత్తిగా తగ్గిపోయింది."

"ఔను. జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోయింది. సభలో కూర్చుండే మధ్యమధ్య ఒక కునుకు తీస్తూ ఉంటాడు."

ముందు వరుసలో కూర్చొనిఉన్న ప్రధాని చర్చిల్ వెనక్కు తిరిగి వారితో అన్నాడట-"నాకు చెవుడుకూడా వచ్చింది. మీకింకా తెలియదేమో!"

మరి, ఇప్పుడు? అడ్వర్టైజ్ సంస్థనొకదానిని స్థాపించి, అందులో ప్రముఖమోడల్‌గా తానే ఉంటాననంటూంది. ఈ ప్రతిపాదనకు ఎలా స్పందించాలో తెలియడం లేదు భగవాన్లుకు.

వద్దు అంటే పెండ్లికి ముందర మనం చేసుకున్న ఒప్పందం మాట ఏమిటని మృదుల తనను నిలదీయవచ్చు. ఈ రెండు నెలల సహవాసంతో మృదుల ప్రేమను ఇచ్చి పుచ్చుకోవడంలో ఎంత చాకచక్యాన్ని ప్రదర్శించకలదో చవిచూచేడు. కానీ ఆమెలో ఉన్న నిర్భీతి, పట్టుదల కూడా అంచనా వేయగేలిగేడు. ఒకవేళ తాను మృదులను వారించడానికి ప్రయత్నిస్తే ఆమె అహం దెబ్బతిని మొండిగా ఆ అడ్వర్టైజ్‌మెంటు సంస్థవు స్థాపించి తాను మోడల్‌గా ఎంత దూరం వెళ్లవచ్చునో వెళ్లి, అవసరమనుకుంటే పెండ్లి సంబంధాన్ని బద్దలు చేసి తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకునేంత ధైర్యాన్నీ, స్థైర్యాన్నీ ప్రదర్శించవచ్చు. వచ్చు కాదు ప్రదర్శిస్తుంది కూడా. పోనీ నీ ఇష్టం నీకు ఏది మంచిదని తోస్తే అది చేయి. కావలసిన ఆర్థికసహాయం అందజేయమంటే దానికి కూడా నేను సిద్ధమే అని చెప్పాెమంటే... ఏమో ఇది ఎంత దూరం వెళ్తుందో మృదుల కోరుకున్న విశృంఖలత తన వ్యక్తిత్వాన్ని ఎంతగా దెబ్బతీస్తుందో ఊహకు కూడా అందడంలేదు, భగవాన్లుకు. అతను ఈ సందిగ్ధావస్థలో కొట్టుమిట్టాడుతుండగానే మృదుల స్థాపించదలచుకున్న అడ్వర్టైజ్‌మెంటు సంస్థను గురించి దేశంలోని అన్ని ప్రధానపత్రికలలో ప్రకటనలు వచ్చేశాయి. ఆ ప్రకటనల్లోని ప్రత్యేకత ఏమిటంటే మా సంస్థతో సహకరించినవారికి సంస్థ సొంతదారులైన మృదులగారే మోడల్‌గా వ్యవహరిస్తారు అనే బై లైన్ ఒకటి ఉంది. అంతటితో ఆగిందా అంటే, లేదనే చెప్పాలి. ఏమంటే మృదుల ఫోటో కూడా జతపరచి ఉంది ఆ ప్రకటనతో. మృదుల మామూలుగానే ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ ఫోటోలో మరింత ఆకర్షణీయంగా కనిపించేటట్లు అలంకరించుకుని ఉంది. ఆ అలంకరణలో ఎక్కడా ఒక్కనగ అయినా మచ్చుకు కూడా కనిపించడంలేదు. కాకపోతే తానొక గృహిణి అనే విషయం అందరూ అర్థం చేసుకునేలాగ మంగళసూత్రాలు తెలుస్తున్నాయి., కుంకుమ తీర్చిదిద్దినట్లుగా నిండు పూర్ణిమ నాటి చంద్రుడిలాగా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ మోడలింగ్ గర్ల్ మోడలింగ్ గాల్ కాదు అని ఒక విధమైన హెచ్చరిక చేస్తున్నట్లుగా ఉంది. ఆ ఫోటో మరికొద్ది రోజుల్లోనే మృదుల అనేకభంగిమల్లో తీయించుకున్న ఫోటోలు వాండ్ల పడకగదిలోని గోడలమీద కనిపించాయి. కొన్ని స్నానం చేస్తున్నట్లూ. తడిచీర లోంచి మృదుల ఎత్తుపల్లాలు స్పష్టంగా కనిపించే మరొక ఫోటో. ఒకట్రేడ్ మార్కుమీద అర్ధనగ్నంగా కనిపించే మృదుల, ఇంకొకటి ఒక సాఫ్ట్‌డ్రింకును తాగుతున్న మృదుల, అదికూడా ఒక ఈతకొలను వక్కనే స్విమ్‌సూటులో భగవాన్లకు వాటిని చూడగానే భయంవేసింది, ఆందోళన కలిగింది, కోపం మాత్రం రాలేదు. ఒక పోస్టర్ ప్రారంభోత్సవాన్ని గురించి వివరాలు తెలుపుతూంది. అందులో మృదుల ఒక సామాన్యగృహిణిగా కనిపిస్తూంది. నగా నట్రా ఏమంత ఎక్కువగా లేవు. కాకపోతే తన గృహిణి పాత్రను అది పనిగా ప్రకటిస్తూ ఆమె మాంగల్యం కనిపిస్తూంది. తెలుగు అమ్మాయిలకు మల్లే కాకుండా బెంగాలీ ఆడబడుచులాగా తన పాపిటను సిందూర్‌తో అలంకరించుకుని ఉంది మృదుల ఆ ఫోటోలో. విశిష్టంగా కనిపిస్తూంది. దానికి మరింత విశిష్టత కల్పిస్తూ ఆమె వెనకాల ములుగులోని రామప్ప దేవాలయంలోని నాదస్వరదళం ఉంది. ఆ ఫోటో తను తీసిందేనన్న విషయం జ్ఞప్తికి వచ్చింది, భగవాన్లుకు.



కాకతీయవైభవాన్నీ, కళాత్మకదృష్టినీ ఆ నాటి ఆంధ్ర రాజవంశాలు మనకు జ్ఞాపికలుగా ఇచ్చిపోయిన తీపిగుర్తులు. ఆ తీపిని మరింత తీయునిదిగా చేయడానికా అన్నట్లు నేటి మృదుల ఫోటో అబ్బ! ఎంతఅందంగా ఉంది, మృదుల.ఆ ఫోటో వైపు చూస్తూ తన్ను తాను మరచిపోయాడు, భగవాన్లు. అతనిలో అంతకు ముందర చోటుచేసుకున్న భయాందోళనలు తేలిపోతున్నాయి. మృదుల ఒక కళాతపస్విని అన్న భావం కలుగుతుంది. ఇన్ని రకాల ప్రత్యేకత ప్రదర్శించగలిగే స్త్రీని మొదటిసారిగా చూస్తున్నాడు మృదులలో.

ఇంతలో ఎప్పుడు వచ్చిందో ఏమో మృదుల గదిలోకి. వస్తూనే 'మిస్టర్ సూర్యభగవాన్లూ!' అనే పిలుపుతో వెనక్కి తిరిగేడు. మృదుల ముఖంలో ఏ మాత్రం కూడా ప్రసన్నత కనిపించడంలేదు. ఆ మాటని, ఆమెలో ఎలాంటి రౌద్రాన్ని కూడా చూడలేదు, భగవాన్లు. ఒకవిధమైన నిర్లిప్తత ఒక విధమైన బాధ, ఒకవిధమైన నిస్పృహ కనిపిస్తున్నాయి. ఇలాంటి మృదులను ఇతకు ముందెప్పుడూ తాను చూళ్లేదు. 'అదేమిటి, మృదూ, ఈరోజు నీ పిలుపు కొత్తగా ఉంది. నీలోని అందచందాలన్నిటిని చవిచూసినవాణ్నయినా, నీ పూజారినైనా నాలో కూడా ఒక కళాకారుడు ఉన్నాడని నాకు అనిపిస్తూంది. ఆ ఫోటోను చూస్తుంటే మనం రామప్ప దేవాలయం చూద్దామని వెళ్లినప్పుడు తీసిన ఫోటో, నేను తీసిందే? నాకే ఆశ్చర్యం కలుగుతూంది. అందుకే దాన్లో లీనమై పోయాను. ఆ! సరేకాని ప్రారంభోత్సవం కొద్దిరోజుల్లోనే ఉన్నట్లుంది. నీకు సాయంగా నేనేమైనా చేయాలా?' అనడిగేడు భగవాన్లు.

'నేను ఓడిపోయాను మిస్టర్ సూర్యభగవాన్లూ. మీ పురుషాహంకారం స్త్రీకి స్వేచ్ఛనివ్వదు. ఇక విశృంఖలతను ప్రసాదిస్తుందా? నో!!నో!!!

'నేను సంసారపక్షంగా ఉంటేనే నన్ను ప్రేమిస్తావు. ప్రేమించగలవు. బరితెగించి స్విమ్ సూట్లలో, తడిబట్టలతో అంగప్రదర్శన చేసే మృదులను ప్రేమించలేవు. కానీ నాకు నీవు ఎల్లప్పుడూ భగవాన్లువే. నీ ఆలంబన లేకుండా నేనింత విచ్చలవిడిగా ఉండగలనా? నో ఉండలేను. నీవు నాకు కావాలి. నీవు లేని విశృంఖలత వద్దనే వద్దు. నేను కోరుకునే స్వేచ్ఛ, విశృంఖలత నా స్త్రీ జాతికంతా కావాలి.కానీ అందుకు మగజాతి అంతా సూర్యభాగవాన్లులాగా ప్రపంచాన్నంతా వెలిగించగలిగి ఉండాలి. అది వీలుకాదుగా. అందుకే నేను ఓడిపోయానంటున్నాను. నాకు నీవు కావాలి. నిన్ను ప్రేమించి నీ చేత ప్రేమించబడే అవకాశం ఈ మృదుల కొక్కతెకే దక్కాలి. ఏమంటావు మిస్టర్ లూ?'

'ఏమంటాను.. నేను ఒక మిస్టర్ లూ మాత్రమే. నీవు లేకుండా నేను లేను. మృదులా , నేను నీ వాణ్నే!" అంటూ ఆమెను ఆలింగనం చేసుకున్నాడు.

కొంతసేపటి తర్వాత వాళ్లల్లోని భావతీవ్రత తగ్గేక మృదుల ఒక్కొక్క ఫోటోదగ్గర కెళ్లి దాన్ని గోడమీద నుంచి పెళ్లగించి చించిపారేసింది, ఆ రామప్ప దేవాలయం దర్శించుకున్న తరుణంలో తీసుకున్న ఫోటోను తప్పించి.

'ఇంతటితో నా విశృంఖలవాదానికి తిలోదకాలు. ఈ మృదుల పూర్తిగా నీదే. నీదవడంలోనే ఉంది. మృదులకు కావలసిన స్వేచ్ఛ!' అంటూ భగవాన్లను మళ్లీమళ్లీ కావలించుకుంది.

■